ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 1-4-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యంశాలు

1. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడానికి సిద్ధమైన 400 ఎకరాల భూములను సందర్శించేందుకు బయల్దేరిన BJP నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
2. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు ఉన్న లబ్దిదారులకు ఈ రోజు నుంచి ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.
3. భారతీయ రిజర్వు బ్యాంకు గత 9 దశాబ్దాలుగా ప్రభుత్వ దార్శనీకత , విధానాలకు అనుగుణంగా పని చేస్తోందని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము అన్నారు.
4. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో వడగళ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**కంచ గచ్చిబౌలి భూ వివాదం:**

రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను సందర్శించేందుకు సిద్ధం అయిన BJP నాయకులను పోలీసులు నిర్బంధించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం సమీపంలోని ఈ 400 ఎకరాల భూములను అమ్మకానికి పెట్టె ఉద్దేశ్యంతో ప్రభుత్వ అధికారులు చదును చేసే పనులను చేపట్టారు. భూవివాదం నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించేందుకు బయల్దేరిన బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డగించారు. హెచ్‌సీయూ సందర్శనకు పిలుపునిచ్చిన బీజపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. వివిధ జిల్లాల నుంచి హెచ్‌సీయూ సందర్శనకు బయల్దేరిన పలు యువజన, విద్యార్థి విభాగాల నాయకులను కూడా పోలీసులు ఎక్కడిక్కడే అడ్డుకున్నారు. కాగా, ప్రభుత్వ తీరును BJP రాష్ట్ర అధ్యక్షులు , కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి ఖండించారు. బుల్డోజర్లను వాడి భూములను చదును చేయటం వల్ల అక్కడి జీవావరణం దెబ్బ తింటోందని , ఈ విషయమై ప్రభుత్వం ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తోందనీ ఆయన ఆరోపించారు. ఈ భూముల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ భూములపై హైకోర్టులో కేసు కూడా విచారణలో ఉందన్నారు.

--(Desk)

**సిరిసిల్ల-సీపీఐ**

కాగా, హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం భూము   లు విక్రయించకూడదని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా -   సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు - కొనసాగుతున్నాయి. సిరిసిల్ల , వేములవాడ, పట్టణాలతో పాటు   బోయినపల్లి, కోనరావుపేట మండలాల్లో సిపిఐ పార్టీ నాయకులు   – ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ   నాయకులు డిమాండ్ చేశారు.

**సౌండ్ బైట్ సిపిఐ నాయకులు**

**(పి టి సి,రాజన్న సిరిసిల్ల )**

**సన్న బియ్యం -పంపిణీ**

రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు దారులకు ఈరోజు నుంచి ఉచిత సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. ఈరోజు పలు జిల్లాల్లో మంత్రులు , అధికారులు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా హౌసింగ్ బోర్డు కాలనీ లోని చౌకధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు . ఐదుగురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యా   న్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... దేశంలో ఎక్కడ లేని విదంగా

రాష్ట్ర ప్రభుత్వ పేదలకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణి చేస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

(పొన్నం ప్రభాకర్ బైట్)

పిటిసి, కరీంనగర్

**సన్న బియ్యం-జిల్లాలు**

ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించాలనే ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం మండలంలో సన్నబియ్యం పథకాన్ని వెంకట్రావు ప్రారంభించారు.

(పీటీసీ భద్రాచలం, జగిత్యాల)

**సిద్ధిపేట -పొన్నం**

రాష్ట్ర వ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గంలోని , పోతారంలో గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్టు తెలియజేశారు.

(పీటీసీ, సిద్ధిపేట)

**GHMC – ఆస్తి పన్ను రాయితీ**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎర్లీ బర్డ్ పథకం కింద ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీని ప్రకటించింది. ఏప్రిల్ 30వ తేదీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు పూర్తి ఆస్తి పన్నును చెల్లించే పౌరులు ఈ రాయితీని పొందవచ్చు. మునుపటి సంవత్సరాల బకాయిలకు ఈ పథకం వర్తించదని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పౌరులను GHMC కోరింది. ఈ పథకంలో పన్ను సేకరణ ఈరోజు నుంచి ప్రారంభమైంది.

(డెస్క్)

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**రాజీవ్ యువ వికాసం-భట్టి**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ పథకం దరఖాస్తుల గడువు నిన్నటితో ముగియగా.. ఈనెల 14 వరకు పొడిగించినట్టు భట్టి విక్రమార్క ప్రకటించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిన్న సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి ఈ పథకాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

(పీఎన్)

**రాజీవ్ యువ వికాసం -వరంగల్ కలెక్టర్**

రాజీవ్ యువ వికాసం కింద వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు అన్ లైన్ లో 11 వేల 414 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఈనెల 14వ తేదీ వరకు గడువు పొడిగించా రని ఆమె తెలియజేశారు.

(వరంగల్ జిల్లా పీటీసి )

**PRESIDENT RBI**

చెల్లింపు మౌలిక సదుపాయాలను నిరంతరం ఆధునీకరించడం , పటిష్టమైన ఫిన్ టెక్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం ద్వారా డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ను ప్రపంచ అగ్రగామిగా మార్చడంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక పాత్ర పోషించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ముంబైలో ఈరోజు జరిగిన 90వ రిజర్వ్ బ్యాంకు వార్షిక ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ ముర్ము... గత 9 దశాబ్దాలుగా ఆర్బిఐ – ప్రభుత్వ దార్శనీకత , విధానాలకు అనుగుణంగా పని చేసిందన్నారు.

(సౌండ్ బైట్ ... రాష్ట్రపతి)

NSD

**ఫిలిప్పీన్స్ -బియ్యం**

ఫిలిప్పీన్స్ కు తెలంగాణ బియ్యం ఎగుమతి ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్ కు బియ్యం లోడ్‌తో వెళ్లే తొలి నౌకను నిన్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు , ఫిలిప్పీన్స్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

(పీఎన్)

**వాతావరణం**

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో వడగళ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నేడు , రేపు, ఎల్లుండి చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మొదలై ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములు , మెరుపులతో పాటు గంటకు 50 కిలో మీటర్ల లోపు ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. కాగా , నిన్న ఆదిలాబాద్‌లో 41.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదయింది.

(డెస్క్)

**తెలంగాణ విత్తన పండుగ పరిచయం**

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్- CGR నిర్వహించనున్న తొలి తెలంగాణ విత్తన పండుగ ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్పల్లిలో జరగనుంది. సంప్రదాయ విత్తనాల వైభవాన్ని ప్రదర్శిస్తూ , సుస్థిర

వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి చేపట్టిన ఈ పండుగకు సన్నాహకంగా ఈరోజు హైదరాబాద్  సోమాజిగూడ ప్రెస్ క్లబ్ పరిచయ కార్యక్రమం నిర్వహించారు.
(పీఎన్)

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.